క్లుప్తంగా

ఓటరు నమోదుపై అవగాహన



ఓటరు నమోదుపై అవగాహన కల్పిస్తున్న ఇన్‌చార్జ్ తహసీల్దార్ జయంత్‌కుమార్

వెదురుకుప్పం : 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఇన్‌చార్జ్ తహసీల్దార్ జయంత్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని డాక్టర్ వైఎస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఓటరు నమోదుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి పౌరుడు సంబంధిత బీఎల్‌ఓకు ధ్రువీకరణ పత్రాలు అందించి ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటు వేయడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కోమల, కళాశాల ప్రిన్సిపల్ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

సమాన హక్కులు కల్పించండి



ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు

వెదురుకుప్పం : సమాజంలో ఆడ, మగ అనే తేడా లేకుండా పురుషులతో సమానంగా మహిళలకు సమాన హక్కులను కల్పించాలని వెలుగు సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. స్థానిక వెలుగు కార్యాలయంలో మంగళవారం స్థానిక మహిళలకు, డ్వాక్రా సంఘ సభ్యులకు సమాన హక్కులపై ఏపీఎం కవిత అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ సమాజంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, హింస, బాల్య వివాహాలను నిర్మూలించి, ఉన్నత విద్యకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వీవోలు, సీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా పవిత్రోత్సవాలు



ఆలయ ప్రాంగణంలో స్వామివారి మూల్‌విరాట్ ఊరేగింపు

నగరి: పట్టణంలోని టీటీడీ అనుబంధంగా ఉన్న శ్రీకరియా మాణిక్యస్వామి ఆలయ పవిత్రోత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకరియా మాణిక్య స్వామి మూల విరాట్‌కు, ఉత్సవ మూర్తులకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో ఊరేగింపు నిర్వహించారు. ఆలయం వద్ద చలువ పందిళ్లు, విద్యుత్ దీపాలంకరణ, ప్రత్యేక పుష్పాలంకరణ భక్తులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమాలను ఏఈఓ పార్థసారథి, ఆలయ అధికారి వెంకటరమణ పర్యవేక్షించారు.

పారదర్శకంగా పనులు చేపట్టండి



మాట్లాడుతున్న పీడీ నాగశైలజ

నగరి: నగరి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని 60 అంగన్‌వాడీ కేంద్రాలను నాడు–నేడు రెండవ విడతలో ఆధునీకరిస్తున్నట్లు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ ఎస్.నాగశైలజ తెలిపారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పనులు జరుగున్న సమయంలో తగిన జాగ్రత్తలు విధిగా పాటించాలని సూచించారు. కమిటీల ఏర్పాటు, నిధుల రిజిస్టర్లను పారదర్శకంగా నిర్వహించాలని చెప్పారు. కార్యక్రమంలో సీడీపీఓ కృష్ణవేణి, సర్వశిక్ష అభియాన్ పీఓ వెంకటరమణారెడ్డి, ఏఈపీ నాగభూషణం, ఎంఈఓ శ్రీదేవి, మున్సిపల్ ఏఈ నవీన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

మారుతున్న రూపురేఖలు

కార్వేటినగరం: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాడు–నేడు పథకం రెండో విడతలో అంగన్‌వాడీ కేంద్రాల రూపురేఖలు మారుతున్నాయని జిల్లా స్త్రీశిశు సంక్షేమ శాఖ అధికారి నాగశైలజ అన్నారు. మంగళవారం వెలుగు కార్యాలయం సమావేశ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. 30 ఏళ్ల కిందట నిర్మించిన అంగన్‌వాడీ భవనాలు పాడుబడ్డాయని, రాష్ట్ర ప్రభుత్వం నాడు–నేడు పథకం ద్వారా వాటిని అభివృద్ధి చేసేందుకు లక్షలు వెచ్చించనున్నట్లు చెప్పారు. అంగన్‌వాడీ వర్కర్లు, విద్యార్థుల తల్లులతో కమిటీ ఏర్పాటు చేసి వారికి బ్యాంకుల్లో ఖాతాలు ప్రారంభించాలని సూచించారు. నాడు–నేడు పనులను నాణ్యతతో చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్‌ఎస్‌ఏ పీఓ వెంకటరమణారెడ్డి, ఎస్‌ఎస్‌ఏ ఈఈ మధుసూదన్‌రావు, సీడీపీఓ పద్మసునంద, ఎంఈఓ విజయకుమార్, ఎంఈఓ–2 మనోజ్‌కుమార్, వెదురుకుప్పం ఎంఈఓ ఉమామహేశ్వర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, సూపర్‌వైజరు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

పల్లెకు ‘ఆడుదాం ఆంధ్ర’ వెలుగులు

గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడం, పోటీ తత్వాన్ని పెంపొందించే దిశగా ప్రణాళిక రూపొందించింది. క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యంగా ‘ఆడుదాం ఆంధ్ర’ పేరుతో ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. సంక్రాంతికి నెల రోజుల ముందే ఈ పోటీలు డిసెంబ ర్ 15వ తేదీ నుంచి ప్రారంభమవుతాయి. వచ్చే ఏడాది జనవరి 26వ తేదీ వరకు నిర్వహిస్తారు. వీటిని ప్రతి సచివాలయ పరిధిలో నిర్వహించేందుకు సన్నద్ధమవుతోంది.

- గ్రామీణ క్రీడాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహం
- 15 ఏళ్లు దాటిన బాల, బాలికలకు అవకాశం
- డిసెంబర్ 15న ఆరంభానికి కసరత్తు
- ప్రారంభమైన రిజిస్ట్రేషన్లు

పాలసముద్రం: రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సచివాలయాల్లో క్రీడా పోటీలు నిర్వహించనున్నారు. క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖోఖో, కబడ్డీ పోటీలకు ప్రాధాన్యత కల్పిస్తున్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్టు, క్రీడాకారులు అనంతరం మండల స్థాయిలో పోటీల్లో పాల్గొంటారు. జిల్లా స్థాయి, ఆ అక్కడ సత్తా చాటితే రాష్ట్రస్థాయికి వెళ్తారు. క్రీడా పోటీలు ప్రతి సచివాలయం పరిధిలో నిర్వహిస్తారు. అందుకు కొన్ని మార్గదర్శకాలు రూపొందించారు. వాలీబాల్, బ్యాడ్మింటన్, క్రికెట్, ఖోఖో, కబడ్డీ క్రీడా పోటీల్లో ఒక్కో క్రీడకు ఇద్దరు పురుషులు, రెండు మహిళా జట్లు పాల్గొంటాయి. సచివాలయ పరిధిలో పోటీలు నిర్వహించాలంటే 228 మంది క్రీడాకారులు ఉండాలి. అందుకు అనుగుణంగా క్రీడాకారుల ఎంపికకు కసరత్తు జరుగుతోంది. ప్రతి సచివాలయ పరిధిలో 20 జట్లు పాల్గొంటాయి. సచివాలయ పరిధిలో 5 రోజులు, మండల స్థాయిలో 12 రోజులు, నియోజకవర్గ స్థాయిలో 5 రోజుల పాటు పోటీలు జరుగుతాయి. ఏడు రోజుల పాటు జిల్లా, ఐదు రోజుల పాటు రాష్ట్రసాయిలో పోటీలు జరగనున్నాయి.

పారదర్శకంగా పోటీలు..

గ్రామ సచివాలయ స్థాయిలో నిర్వహించే పోటీలు పక్కాగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రత్యేక కమిటీని నియమించారు.



జిల్లాస్థాయిలో కలెక్టర్, స్పెషల్ నోడల్ అధికారి జాయింట్ కలెక్టర్ ఉంటారు. గ్రామస్థాయిలో గ్రేడ్ 5 సెక్రటరీ, వీఆర్వో, వెల్ఫేర్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్, ఇంజినీరింగ్ అసిస్టెంట్, మహిళా పోలీసు, పాఠశాల హెచ్ఎం కమిటీలో ఉంటారు. మండల స్థాయిలో ఎంపీడీఓ, పంచాయతీ విస్తరణాధికారి, ఉపాధిహామీ ఏపీఓ, ఐకేపీ ఏపీఎం, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, వ్యవసాయ శాఖ ఏఓ, ఇంజినీరింగ్ ఏఈ ఉంటారు.

పోటీల షెడ్యూల్ ఇలా

గ్రామస్థాయి పోటీలు డిసెంబర్ 15వ తేదీ నుంచి 20 వరకు, మండల స్థాయిలో అయితే డిసెంబర్ 21 నుంచి జనవరి 4వ తేదీ వరకు, నియోజకవర్గ స్థాయి పోటీలు అయితే జనవరి 5 నుంచి 10వ తేదీ వరకు, జిల్లాస్థాయి పోటీలు అయితే జనవరి 11వ తేదీ నుంచి 21 వరకు, రాష్ట్రస్థాయి పోటీలు జనవరి 22 నుంచి 26వ తేదీ వరకు జరుగుతాయి.

15 ఏళ్లు పైబడిన వారు అర్హులు

క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు 15 ఏళ్ల వయసు దాటిన బాల బాలికలకు అవకాశం కల్పించారు. వరితో పాటు మహిళలు, పురుషులు సైతం పోటీల్లో పాల్గొనే వెసులుబాటు కల్పించారు. ఇందుకు ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. గ్రామ, వార్డు సచివాలయ క్రీడలకు అవసరమైన సామగ్రి పంపిణీ చేయనున్నారు. సచివాలయ స్థాయిలో బేసిక్, నియోజకవర్గ స్థాయిలో ప్రొఫెషనల్ క్రీడాసామగ్రి అందజేయనున్నారు. మండల స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు టీషర్ట్, క్యాప్, రిస్ట్‌బ్యాండ్, జిల్లా, రాష్ట్రస్థాయి విజేతలకు నగదు బహుమతి, ట్రోఫీ, మెడల్ అందజేస్తారు. క్రీడల నిర్వహణకు సీనియర్ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయుల సేవలు వినియోగించుకుంటారు.

గ్రామీణ క్రీడలు వెలుగులోకి..



ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని యువతీ, యువకుల ప్రతిభను వెలుగులోకి తీసుకు రావడానికి ఇది మంచి అవకాశం. గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు పల్లెటూర్లలో నిరుపేద కుటుంబానికి చెందిన బాలబాలికలు రాణించేందుకు ఇది మంచి అవకాశం.

– డి.శివకుమార్, పీఈటీ

క్రీడా వికాసానికి దోహదం



గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ఆడుదాం ఆంధ్రా పేరుతో ప్రభుత్వం క్రీడా పోటీలు నిర్వహిస్తోంది. అన్ని సచివాలయాల పరిధిలో 15 ఏళ్లు పైబడిన వారు పోటీలకు అర్హులుగా నిర్ణయించింది. క్రీడలపై యువతీ, యువకులకు అవగాహన కల్పిస్తున్నాం. పోటీలు ఐదు వేర్వేరు దశల్లో జరుతాయి. క్రీడల్లో పాల్గొనాలనుకున్న వారు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.

– పంచాయతీ విస్తరణాధికారి, రమేష్

ప్రణాళికాబద్ధంగా నిర్వహణ



క్రీడా పోటీలు ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తాం. అందుకుగాను కలెక్టర్ షణ్మోహన్ నేతృత్వంలో ప్రత్యేక కమిటీ పనిచేస్తుంది. స్పోర్ట్స్ మెటీరియల్, ప్రైజ్ మనీ, సర్టిఫికెట్లు, ట్రోఫీలు, గ్రౌండ్ ప్రిపరేషన్, మెడికల్ కిట్లు, పీఈటీ గౌరవ వేతనం, క్రీడాకారుల టీఏ, డీఏ, రవాణా, వసతి భోజనం ఏర్పాటు చేస్తాం. క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోటీలు నిర్వహిస్తాం.

– విద్యావతి, ఎంపీడీఓ, పాలసముద్రం

మంత్రి రోజాను ఆదరించండి



ప్రచారం నిర్వహిస్తున్న ముస్లింలు

పుత్తూరు: మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తున్న పర్యాటక శాఖ మంత్రి ఆర్‌కే రోజాను 2024 ఎన్నికల్లో నగరి ఎమ్మెల్యేగా గెలిపించాలని మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ పీఎం మాహీన్ కోరారు. మంగళవారం గేట్‌పుత్తూరులోని మసీదులో హమ్ సబ్ జగన్ ఔర్ రోజమ్మ కే సాత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మంత్రి రోజా చొరవతో నగరి నియోజకవర్గ మైనారిటీల కోసం పుత్తూరులో రూ.1.85 కోట్లతో షాదీమహల్ నిర్మించడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో ఆమెను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ముస్లింలను కోరారు.

ఓటు హక్కును వినియోగించుకోండి



వడమాలపేటలో ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ

పుత్తూరు: ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని వడమాలపేట తహసీల్దార్ సుబ్రమణ్యం కోరారు. మంగళవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని వడమాలపేటలో ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అర్హులైన యువతీ యువకులు ఓటర్లుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో కీలకమని, తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఐ రఘువర్మ, సర్వేయర్ గురువారెడ్డి, వీఆర్‌ఓలు చక్రవర్తి, వెంకటరమణ, రవికుమార్, పీడీ చంద్రశేఖర్‌రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధ్యతగా పని చేయండి



చెత్త నుంచి సంపద తయారీపై గ్రీన్ అంబాసిడర్లతో మాట్లాడుతున్న జేసీ

పాలసముద్రం : మండల పరిధిలోని అన్ని పంచాయతీల్లో నిర్మించిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల గ్రీన్ అంబాసిడర్లు బాధ్యతగా పనిచేసి పంచాయతీలకు ఆదాయం వచ్చేలా చూడాలని జిల్లా క్షేత్రస్థాయి కోఆర్డినేటర్ జేసీ తెలిపారు. మంగళవారం ఆయన మండలంలోని వనదుర్గాపురం పంచాయతీలోని చెత్త సేకరణ కేంద్రాన్ని సందర్శించారు. గ్రీన్ అంబాసిడర్లతో ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామ సచివాలయాల కార్యదర్శులు గ్రీన్ అంబాసిడర్ల ద్వారా ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను సేకరించి చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను అభివృద్ధి చేయాలన్నారు. చెత్తను సంపద తయారీ కేంద్రాల వద్దకు తరలించి, వానపాములను వదలాలని సూచించారు. తద్వారా తయారైన ఎరువును రైతులకు తక్కువ ధరకు కేజీల ప్రకారం విక్రయించాలని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

వైభవం.. భవానీ శంకర కల్యాణం



శివపార్వతుల ఊరేగింపులో అర్చకులు

పుత్తూరు: వడమాలపేటలోని భవానీ శంకర స్వామి రుద్రాభిషేక కల్యాణోత్సవం వైభవంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరగనున్న కల్యాణోత్సవాల్లో తొలిరోజు మంగళవారం వేకువజామున గణపతి పూజ, గోపూజ, స్వస్తి వాచన, ఏకాదశ రుద్రకలశ స్థాపన నిర్వహించారు. అనంతరం మహాశివుడికి పంచామృత అభిషేకం చేశారు. సాయంత్రం శివ పార్వతులను పట్టు పీతాంబరాలు, విశేష స్వర్ణాభరణాలు, సుగంధ పరిమళభరిత పుష్పమాలికలతో సుందరంగా అలంకరించి గ్రామంలో ఊరేగించారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ భక్తులు నారికేళ, కర్పూర నీరాజనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులను కటాక్షించి ఆలయం చేరుకున్న స్వామి, అమ్మవార్లకు మంగళ హారతులు ఇచ్చారు. అనంతరం పవళింపు సేవ నిర్వహించారు.



ఏకాదశ రుద్ర కలశ స్థాపన

సీజనల్ వ్యాధులపై అవగాహన



అవగాహన ర్యాలీ చేస్తున్న ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది

పాలసముద్రం : మండల పరిధిలోని ప్రస్తుత సీజనల్ వ్యాధులపై గ్రామాల్లో అవగాహన కల్పించి అత్యవసర మందులు ఇవ్వాల్సిన బాధ్యత ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లపై ఉందని వైద్యాధికారులు మోహన్‌కృష్ణ తెలిపారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా నోడల్ ఆఫీసర్ సుశీల ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించారు. డాక్టర్ మోహన్‌కృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో జ్వరం, దగ్గు వంటివి కనబడితే వెంటనే అత్యవసర మందులు అందించాలన్నారు. ఆరోగ్యకేంద్రానికి తీసుకురావాలని సూచించారు. అనంతరం మండల కేంద్రం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ జ్ఞానశేఖర్, సూపర్‌వైజర్ మురళి, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నాణ్యత పాటించకుంటే చర్యలు

తిరుపతి కల్చరల్: తిరుపతి పుణ్యక్షేత్రంలోని హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో విక్రయించే ఆహారంలో నాణ్యత పరమైన ప్రమాణాలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్‌రెడ్డి, జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ మద్దిలేటి హెచ్చరించారు. లక్ష్మీపురం సర్కిల్‌లో ఉన్న బార్బి క్యూ నేషన్, ఓ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో నాణ్యత లేకుండా ఆహారం అమ్ముతున్నారనే ఫిర్యాదు రావడంతో మంగళవారం తనిఖీలు చేపట్టారు. హోటల్లోని వంట గదులను తనిఖీ చేసి, పాచిన పదార్థాలు, వారం నుంచి ఫ్రిజ్‌లో ఉంచిన మాంసం స్వాధీనం చేసుకు ని ల్యాబ్‌కు తరలించారు. సంబంధిత హోటల్స్‌కు నోటీసులు జారీ చేసి జరిమానా విధించారు. వెటర్నరీ అధికారి డాక్టర్ నాగేంద్రరెడ్డి, శానిటరీ అధికారులు సుమతి, సిబ్బంది పాల్గొన్నారు.

నవరత్నాలతోనే రాష్ట్రం అభివృద్ధి



శ్రీరంగరాజపురం: జెండా ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

శ్రీరంగరాజపురం: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించి జగనన్న మేలు చేశారని మీరు భావిస్తేనే వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఓటు వేసి జగనన్నను మరోమారు సీఎంను చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మణి అన్నారు. మండలంలోని తయ్యూరు సచివాలయంలో రాష్ట్రానికి జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చంద్రబాబు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ప్రజలను ముఖ్యంగా రైతులను, డ్వాక్రా మహిళలను ఏ విధంగా బురిడీ కొట్టించారో గుర్తు చేసుకోవాలన్నారు. నాలుగున్నరేళ్లలో జగనన్న సర్కార్ అందించిన సంక్షేమ పథకాలను, చేసిన అభివృద్ధిని, మనకు జరిగిన మేలును దృష్టిలో ఉంచుకుని 2024 ఎన్నికల్లో జగనన్నను ఆశీర్వదించాలన్నారు. సచివాలయంలో అభివృద్ధి డిస్‌ప్లే బోర్డును ప్రారంభించి వలంటీర్లు, గృహసారథులకు సంక్షేమ కిట్లను అందించారు. అనంతరం ప్రధాన కూడలిలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల గురించి, అలాగే గత టీడీపీ పాలనలో జరిగిన అవినీతిని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచులు వరదమ్మ, ఉమామహేశ్వరి, ఎంపీపీ సరిత, జెడ్పీటీసీ రమణప్రసాద్‌రెడ్డి, తహసీల్దార్ బెన్నురాజు, ఎంపీడీఓ కృష్ణయ్య, నాయకులు బాబు, జనార్దన్, ఆనంద్, మణి, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు..

పెనుమూరులో..



పెనుమూరులో..

పెనుమూరు(కార్వేటినగరం): మండల పరిధిలోని కామచిన్నయ్యగారిపల్లి సచివాలయంలో ఏపీకి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమాన్ని సర్పంచ్ వాణిశ్రీ ఆధ్వర్యంలో మండల కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం సచివాలయ ఆవరణలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అదేవిధంగా పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. అలాగే ఇంటింటికీ వెళ్లి జగనన్న అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ మరోమారు జగనన్నను ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ హేమలతారెడ్డి, జెడ్పీటీసీ దొరస్వామి, ఎంపీటీసీ సుజాత, జిల్లా కార్యవర్గ సభ్యులు దూదిమోహన్, జేసీఎస్ కన్వీనర్ హరికృష్ణ, మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి, బీసీసెల్ అధ్యక్షుడు నీలా పండరీనాథ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దాము, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

కార్వేటినగరంలో..



కార్వేటినగరం: సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

కార్వేటినగరం: మండల పరిధిలోని సీడీ కండ్రిగ సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని సర్పంచ్ ఘంగమ్మ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సచివాలయ పరిధిలో లబ్ధిదారులకు ప్రభుత్వం సంక్షేమ పథకాల కోసం కేటాయించిన నిధులు, లబ్ధిదారుల వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. అదే విధంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గోపి, టీకేఎం పేట సర్పంచ్ గోవిందమ్మ, జేసీఎస్ కన్వీనర్ పురందర్, సింగిల్‌విండో అధ్యక్షుడు లోకనాథరెడ్డి, నాయకులు గోవిందస్వామి, కుప్పారెడ్డి, రాజారాం, లక్ష్మీపతిరెడ్డి, ఎంపీడీఓ మోహన్‌మురళి, ఈఓపీఆర్డీ లక్ష్మీపతి, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

జీడీనెల్లూరులో..



జీడీనెల్లూరులో..

గంగాధర నెల్లూరు: మండలంలోని బాలగంగనపల్లి సచివాలయంలో మంగళవారం గ్రామ సర్పంచ్ శేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మండల కన్వీనర్ పూర్ణచంద్ర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సచివాలయంలో సంక్షేమ పథకాల వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించి, పార్టీ జెండా ఎగుర వేశారు. కార్యక్రమంలో జిల్లా రైతువిభాగం అధ్యక్షుడు వెంకట రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ ఆలీ షేర్‌ఖాన్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ సుధాకర్, ఈఓపీఆర్డీ రాఘవేంద్ర రాజు, జేసీఎస్ మండల కన్వీనర్ వెంకటేష్ రెడ్డి, ఉప సర్పంచ్ హేమరాజు, నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న పాలన అంటేనే ప్రజలకు ఇష్టం



సంక్షేమ బోర్డును ప్రారంభిస్తున్న మధుసూదన్ రెడ్డి

పుత్తూరు: ప్రజా అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కారం చూపుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన అంటే ప్రజలకు ఇష్టం అని నగరి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు మధుసూదనరెడ్డి అన్నారు. మంగళవారం పుత్తూరు మున్సిపాలిటీ కల్యాణపురం సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. సచివాలయ పరిధిలో గడచిన నాలుగున్నరేళ్లలో అందించిన సంక్షేమాభివృద్ధి బోర్డును ఆవిష్కరించారు. గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండానను ఎగురవేశారు. అనంతరం గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని వివరించి ప్రజాతీర్పును కోరారు. ప్రజలంతా జగనన్న పాలనకు పదికి పది మార్కులు వేసి మళ్లీ జగనన్నే రావాలని నినదించారు. ఆయన మాట్లాడుతూ మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, పేద, మధ్య తరగతి కుటుంబాలను సంక్షేమ పథకాలతో ఆదుకుంటున్న ఘనత సీఎం జగనన్నదే అన్నారు. పార్టీ నాయకులు గ్రామస్తులతో కలిసి గ్రామంలోనే బస చేసి, ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎన్‌రెడ్డి, పుత్తూరు మండల పార్టీ అధ్యక్షుడు శంకర్, వైస్ చైర్మన్ జయప్రకాష్, ఎంఎల్‌ఓ దిలీప్, కౌన్సిలర్లు చిట్టిబాబు, జయలక్ష్మి, ఏకాంబరం, షకీలా, నాయకులు లారీమోహన్, మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

త్వరలోనే సంపూర్ణ భూహక్కు పత్రాలు



మాట్లాడుతున్న తహసీల్దార్ పరమేశ్వరస్వామి

పుత్తూరు: పుత్తూరులో సంపూర్ణ భూహక్కు పత్రాలను త్వరలో పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ జె.పరమేశ్వరస్వామి తెలిపారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు 2003 కన్నా ముందు డీకేటీ పట్టాలు మంజూరైన లబ్ధిదారులకు సంపూర్ణ హక్కు పత్రాలను అందజేస్తామన్నారు. కార్యక్రమంలో భాగంగా పుత్తూరు మండలంలో వెరిఫికేషన్స్ చేసి 607 మందిని అర్హులుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. వీరికి త్వరలోనే మంత్రి ఆర్‌కే రోజా చేతుల మీదుగా సంపూర్ణ హక్కు పత్రాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అలాగే కొత్తగా ఇంటి పట్టాలు పొందాల్సిన వారు రేషన్, ఆధార్ కార్డులు తప్పనిసరిగా ఉండాలన్నారు. అర్జీదారులు ఆయా పరిధిలోని సచివాలయంలో నమోదు చేసుకుంటే 90 రోజుల తరువాత అర్హులైన వారికి ఇంటి పట్టాలు అందజేయడం జరుగుతుందన్నారు. కొత్త ఓటర్ల లిస్టు జనవరి నాటికి పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఈలోపు ఓటర్లు తమ పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బీఎల్‌ఓల ద్వారా ఫారం 6, 7, 8 నందు క్లయిమ్స్ చేసుకోవాలని సూచించారు. ఏపీ ట్రాన్స్‌కో ఏఈ రవిచంద్రన్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రూరల్ డెవలప్‌మెంట్ స్కీమ్‌ను తిరుపతి జిల్లా పుత్తూరు మండల పరిధిలో త్వరలోనే ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఎంపీడీఓ ప్రసాద్, ఎంపీపీ మునివేలు, వైస్ ఎంపీపీలు మునస్వామిరెడ్డి, విమల, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటించండి



మాట్లాడుతున్న డీఈఓ శేఖర్

పుత్తూరు: నాడు–నేడు రెండవ విడతలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో చేపట్టే పనుల వద్ద జాగ్రత్తలు పాటించాలని డీఈఓ శేఖర్ సూచించారు. మంగళవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో చేపట్టనున్న పనులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. డీఈఓ మాట్లాడుతూ పుత్తూరు ప్రాజెక్టు పరిధిలో 44 అంగన్‌వాడీ కేంద్రాల్లో నాలుగు కాంపోనెంట్ల కింద మరమ్మతులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పనుల నిర్వహణ నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కోఆర్డినేటర్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ కార్యక్రమంలో కమిటీల ఏర్పాటు, పనుల ఒప్పంద పత్రం, ఫండ్స్ రిజిష్టర్ నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీడీపీఓ పద్మజ, ఎంఈఓలు తిరుమలరాజు, బాలసుబ్రమణ్యం, ఇంజినీర్లు, అంగన్‌వాడీ వర్కర్లు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

సంక్షేమం కావాలంటే జగనన్నే రావాలి

విజయపురం: రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనన్న రావాలని పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా సోదరుడు, వైఎస్సార్‌సీపీ నేత వై.రామ్‌ప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం విజయపురం మండలం కోసలనగరం సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్! కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సచివాలయ పరిధిలో గడిచిన నాలుగున్నరేళ్లలో అందించిన సంక్షేమాభివృద్ధి లబ్ధి బోర్డును ఆవిష్కరించారు. గ్రామంలో పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జమున, సర్పంచులు ఉమామహేశ్వరి, భాస్కర్, ఉప సర్పంచ్ సుధాకర్, ఎంపీటీసీ కన్నెమ్మ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నింద్రలో..

నింద్ర: మండలంలోని మేళంబాకం గ్రామంలో మంగళవారం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎంపీపీ దీప పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె సచివాలయంలో సంక్షేమ పథకాలు పట్టికను, అనంతరం గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అరుణ, వైస్ ఎంపీపీ శుభ, సచివాలయ కన్వీనర్ బాబురెడ్డి, కోఆప్షన్ సభ్యులు అనిల్, సింగిల్‌విండో అధ్యక్షుడు మునికృష్ణారెడ్డి, సర్పంచ్ బాలకృష్ణంరాజు, మండల కన్వీనర్ వేణురాజు తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ లబ్ధి బోర్డును ఆవిష్కరిస్తున్న రామ్‌ప్రసాద్‌రెడ్డి